# సవర నృత్యం

భూమిని దున్నుకొని విత్తనాలు వేసేటప్పుడు సవరలు. వారి భాషలో పాటలు పాడుకుంటూ నృత్యం చేస్తారు. ఆ నృత్యాన్ని సవర నృత్యం అంటారు. సవరలు గిరిజనులు. వారు శ్రీకాకుళం జిల్లాలలోని లోపలగాఉన్న అడవులలో నివసిస్తూంటారు. వీరు పోడు వ్యవసాయం అనగా కొండలు గుట్టలలో కొంతభూమికి హద్దులు పెట్టుకొని వ్యవసాయం చెయ్యటం పంటలు అయినతర్వాత ఆ భూమిని వదలి మరల వేరే భూమిని సాగుచేసుకోవటం. ఈ పద్ధతి కొన్ని ఆటవికతెగలలో ఉంది. సవరులలో కూడా ఈ పద్ధతి ఉన్నది. వీరు కొండదేవత పండగచేసుకొని వారిభాషలో పాడుకుంటూ నృత్యం చేస్తారు. ఈ పండుగను ఆగమపండుగ అని అంటారు. సవర నృత్యబృందంలో 15 నుంచి 18 మంది ఉంటారు. వాద్యాల వివరాలు.

పింగళి కర్ర - 1, తడుము - 1, కామాక్షి కిన్నెరు - 1, డప్పు - 1, తాళం - 1, గరగర - 1

సవరులు ఎక్కువగా శ్రీకాకుళం జిల్లాలోను సరిహద్దులో ఉన్న ఒరిస్సా రాష్ట్రంలోని జిల్లాలలో నూ ఉన్నారు.

ఎంత సైన్సు అభివృద్ధిచెందినా మానవుడు ప్రకృతిపై ఆధారపడాల్సిందే. ప్రకృతికరుణిస్తేనే మానవుని మనుగడ. అందుకు ఉదాహరణ గత కొన్ని సంవత్సరాలుగా వర్షాలు సరిగాలేకపోవటం, కరువు కాటకాలు, పంటలుపండక రైతులు ఆత్మహత్యలు చేసుకోవటం జరుగుచున్నదే. ప్రకృతి యొక్క శక్తిని గ్రహించిన మానవుడు అనాది నుండి తాను నమ్మినదైవాన్ని ప్రార్థించి వ్యవసాయపనులు మొదలుపెట్టడం అనగా భూమిని దున్నటం, విత్తనాలు జల్లటం, వర్షాలు సకాలంలోరావాలని ప్రార్థనద్వారా దైవశక్తిని ప్రేరేపించడం చేయుచున్నాడు. ఆ ప్రేరణవల్ల వర్షాలు సరిగ్గాపడి పంటలుబాగా పండుతాయని నమ్మకం. ఆధునిక మానవుడు కూడా ఇంతకన్నా ప్రకృతివిషయంలో చేసేదేముంది, ఎంత సైన్సు అభివృద్ధిచెందినా అంతే.

సవర నృత్యాన్ని సమాచార శాఖవారు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ఉపయోగించుకొనుట జరుగుతోంది.